నమస్తే తెలంగాణ | DISTRICT SUPPLEMENT

ములుగు
జయశంకర్ భూపాలపల్లి

ఆదివారం 17 డిసెంబర్ 2023 | SUNDAY, DECEMBER 17, 2023 | MULUGU JAYASHANKAR BHUPALPALLY | పేజీలు PAGES : 8




జాకారం వైటీసీ భవనాన్ని పరిశీలిస్తున్న సెంట్రల్ యూనివర్సిటీ బృందంతో ఐటీడీఏ పీవో, అదనపు కలెక్టర్, తహసీల్దార్

# గిరిజన వర్సిటీ ఏర్పాటుకు వేగంగా అడుగులు

- ములుగులో సెంట్రల్ యూనివర్సిటీ అధికారుల పర్యటన
- భూములు, తరగతి గదుల పరిశీలన
- వచ్చే విద్యా సంవత్సరం నుంచి తరగతులు ప్రారంభం

8



శాయంపేట : నల్లి రోగంతో దెబ్బతిన్న మిర్చి పంట

- చేతికొస్తున్న తెల్లబంగారంపై తీవ్రప్రభావం
- మక్కను తొలుస్తున్న 'కత్తెర'
- వేరుకుళ్లు, ఎర్రనల్లితో మిర్చికి దెబ్బ
- పురుగు మందులు పిచికారీ చేసినా ఫలితం శూన్యం
- కన్నెత్తి చూడని అధికారులు
- ఆందోళనలో రైతులు

మధ్య పేజీలో



గులాబీ రంగు పురుగు సోకి నల్లబడిన పత్తి కాయ

# పంటలకు ఆపద

పత్తి, మక్క, మిరపపై చీడపీడల దాడి

లక్షలాది రూపాయలు పెట్టుబడి పెట్టి పండించిన పంటలు చేతికందకుండా పోతుండడంతో రైతులు ఆందోళన చెందుతున్నారు. వర్షాలు, వాతావరణ మార్పుల కారణంగా పంటలపై చీడపీడలు ఉధృతంగా దాడి చేస్తుండడంతో చేసేదేం లేక చేతులెత్తేస్తున్నారు. చేతికొచ్చిన పత్తి, మరోవైపు మక్క, మిరప పంటలకు వివిధ తెగుళ్లు ఆశించి తీవ్రంగా నష్టపరుస్తున్నా అధికారులు కన్నెత్తి చూడడం లేదని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. నివారణకు వివిధ పురుగుమందులు వాడినా ఫలితం కనిపించడం లేదని వాపోతున్నారు. ఈ సారి దిగుబడులు పడిపోయి తమకు అప్పులే మిగిలేలా ఉన్నాయని, ప్రభుత్వమే ఆదుకోవాలని విజ్ఞప్తి చేస్తున్నారు.

*- కేసముద్రం/శాయంపేట, డిసెంబర్ 16*



కేసముద్రం : కత్తెర పురుగు సోకిన మక్క

# రక్తమోడిన రోడ్లు

వేర్వేరు ప్రమాదాల్లో నలుగురి మృతి

- వేములవాడ వెళ్తుండగా ఇద్దరు..
- ఆగి ఉన్న ట్యాంకర్‌ను ఢీకొని ఒకరు..
- కారు ఢీకొని మరొకరు మృత్యువాత
- ముగ్గురికి తీవ్రగాయాలు
- నాలుగు కుటుంబాల్లో విషాదం

2లో



శ్రావణ్(ఫైల్)



ఆకాశ్ (ఫైల్)

# ఆమె నేస్తం చెలి

ఆమెకు స్నేహ హస్తం అందించే నేస్తం చెలి.. ఆత్మగౌరవ ప్రొడక్ట్. పూర్తి హైజెనిక్ బ్రాండ్.. 'మనం వాడే వస్తువు మనమే తయారు చేసుకుందాం' అనే స్ఫూర్తితో మార్కెట్‌లో లభించే ఖరీదైన కార్పొరేట్ కంపెనీలకు దీటుగా మన ఆడబిడ్డలు తయారు చేసే ప్యూర్ లోకల్ ప్రొడక్ట్ శానిటరీ న్యాప్కిన్స్ 'చెలి'. ప్లాస్టిక్ రహిత ప్యాడ్స్ రూపొందించి తయారు చేస్తున్న స్త్రీ స్వశక్తి విజయం. పది మందికి స్ఫూర్తిదాయక గాథ ఇది. ఆత్మస్థైర్యంతో పోటీ మార్కెట్‌లో నిలబడ్డారు. ప్రభుత్వం సహకారం అందిస్తే మార్కెట్‌లోకి మరింత విస్తరిస్తామని చాలెంజ్ చేస్తున్నారు. మహిళలు సమష్టిగా కష్టపడి ఆత్మస్థైర్యంతో వేసిన ముందడుగు వారికి గుర్తింపు తీసుకువచ్చింది. ఏ రంగంలోనైనా రాణిస్తారనే దానికి నిదర్శనంగా నిలుస్తున్న మహిళల సక్సెస్‌పై ప్రత్యేక కథనం.

*- వరంగల్, డిసెంబర్ 16*



- ప్యూర్ లోకల్ ప్రొడక్ట్ న్యాప్కిన్స్
- కార్పొరేట్‌కు దీటుగా శానిటరీ ప్యాడ్లను తయారుచేస్తున్న ఆడబిడ్డలు
- ఏ రంగంలోనైనా రాణిస్తారనే దానికి నిదర్శనం
- స్ఫూర్తిదాయక మహిళల విజయగాథ

- మధ్యపేజీలో


